క్లుప్తంగా

మాజీ మంత్రి రంగనాథరాజును కలిసిన ఏడీఈ



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుతో ఏడీఈ రాంబాబు

పెనుగొండ: పెనుగొండ విద్యుత్ శాఖ నూతన ఏడీఈగా బాధ్యతలు స్వీకరించిన కె.రాంబాబు శుక్రవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రంగనాథరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, పెనుమంట్ర ఎంపీపీ కేవీఎస్ నారాయణ రెడ్డి(వాసు), శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడిశెట్టి కృష్ణవేణి, దంపనబోయిన బాబూరావు, చిన్నం ఏడుకొండలు, గుబ్బల వీరబ్రహ్మం, కొవ్వూరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు వెలివెలలో జగనన్న ఆరోగ్య సురక్ష

పాలకొల్లు అర్బన్: మండలంలోని వెలివెల గ్రామ సచివాలయ ఆవరణలో శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొంటారని వివరించారు.

కాజపడమరలో..

యలమంచిలి: మండలంలోని కాజ పడమర గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొంటారన్నారు. శిబిరంలో సీనియర్ వైద్యులు ఉంటారని, గ్రామ ప్రజలంతా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉత్సాహంగా అమృతకలశ యాత్ర



పెనుమంట్రలో అమృతకలశ యాత్రను ప్రారంభిస్తున్న ఎంపీపీ, అధికారులు

పెనుమంట్ర: దేశ స్వాతంత్య్రం కోసం అసువులు బాసిన మహావీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. నా మట్టి–నా దేశం కార్యక్రమంలో భాగంగా అమృతకలశ యాత్రను శుక్రవారం ఎంపీడీఓ పి.పద్మజ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ వెలగల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండలపార్టీ అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, వైస్ ఎంపీపీ వాసంశెట్టి కిరణ్, ఈది అనిత ప్రవీణ్, సీడీపీఓ కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ లక్ష్మి, కర్రి అనురాధ పాల్గొన్నారు.

ఆరుగురిపై హత్యాయత్నం కేసు కొట్టివేత

నరసాపురం: 2016లో జరిగిన తుందుర్రు ఆక్వాపార్కు ఆందోళనకు సంబంధించి 6 గురిపై పెట్టిన హత్యాయత్నం కేసును శుక్రవారం నరసాపురం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వై.శ్రీనివాసరావు కొట్టివేశారు. తుందుర్రులో ఆక్వాపార్కు నిర్మిణ సమయంలో జరిగిన ఆందోళనకు సంబంధించి పలువురిపై పలు కేసులు నమోదయ్యాయి. వీటిలో ముచ్చర్ల త్రిమూర్తులు, ఆరేటి వాసు మరో నలుగురిపై నమోదైన హత్యాయత్నం కేసుకు సంబంధించి ఆధారాలు లేవని నిర్ధారించిన కోర్టు ఆ కేసును కొట్టేస్తూ తీర్పునిచ్చింది.

ఉల్లాసంగా దసరా శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నరసాపురం: పట్టణంలోని గ్రేడ్–1శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల నేపథ్యంలో పాఠశాలల విద్యార్థులకు జరుగుతున్న శిక్షణ శిబిరం ఉల్లాసంగా సాగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం పుస్తకాలు చదవడం–మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్క్లబ్ అధ్యక్షురాలు అల్లూరి నళినీదేవి మాట్లాడుతూ విద్యార్థులు సెలవు రోజులను ఇలా సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. చదువుతో పాటు ఆటపాటలు, క్రీడలు వంటి అంశాల్లో కూడా పిల్లలు ఉత్సాహం చూపించాలని చెప్పారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కేజేఎల్ఎల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి ప్రభుత్వ భరోసా

చీఫ్ విప్ ప్రసాదరాజు



నరసాపురం రూరల్: వేములదీవి తూర్పు గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న చీఫ్విప్ ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: తిల్లపూడిలో పౌష్టికాహార అవగాహన శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)



పెనుగొండ: జగనన్న ఆరోగ్య సురక్షలో కళ్లజోడు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



పెనుమంట్ర: పాలమూరులో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా పేదల వైద్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం వేములదీవితూర్పు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత రూ.30 లక్షలతో నిర్మించిన పలు సీసీ రహదారులను చీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. వేములదీవి ఆర్అండ్బీ రహదారి నుంచి రామాంజనేయపురం వరకూ రైతులకు ఉపయోగపడే రూ.30 లక్షలతో నిర్మించనున్న పుంత రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, తిరుమాని నాగరాజు, మైలాబత్తుల శ్రీను, చినమిల్లి చందు పాల్గొన్నారు.

మొగల్తూరు మండలంలో....

మండలంలోని పాతపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వద్ద శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. శిబిరానికి వచ్చిన రోగుల ఆరోగ్యం గురించి ఆరా తీశారు. తొలుత పాతపాడు గ్రామంలో రూ.20 లక్షల గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రహదారి, కాలువలో రేవును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీలు కైల సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, ఎంపీటీసీ మల్లాడి శాంతిరత్నం, రామాని మహేష్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, రేవు రాంబాబు, కర్రిఏసుబాబు, రామాని ఉమా మహేశ్వరరావు, గున్నయ్య, కనుమూరి ఆంజనేయరాజు, మల్లాడి రాజు, వేగి బాబి, తన్నీడి గిరి, రేవు నారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఆరోగ్యంతోనే ఐశ్వర్యం

పాలకొల్లు అర్బన్: ప్రజలంతా ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో వాడవాడలా జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం తిల్లపూడిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కుటుంబ సభ్యులు ఆరోగ్యంతో జీవిస్తే వారి ఇంట ఐశ్వర్యం ఉన్నట్లేనని గుడాల గోపి అభిప్రాయపడ్డారు. శిబిరంలో ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని గుడాల గోపి పరిశీలించారు. శిబిరంలో మెడికల్ ఆఫీసర్లు డా.కృష్ణకార్తీక్, డా.సుదీర్, డా.నవ్యజీవన్, డా. సత్యసౌజన్యలు సుమారు 1000 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ నడపన శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్రాజు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, కోఆప్షన్ సభ్యులు తండా ఇస్సాక్, గ్రామ పార్టీ నాయకులు నడపన కృష్ణమూర్తి, శిరిగినీడి అబ్బు, చింతపల్లి వాసు, నడపన వెంకట సుబ్బారావు, కామిశెట్టి ఎర్రియ్యనాయుడు పాల్గొన్నారు.

పెనుమదంలో..

పోడూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్రంలో ఇంటింటికీ ఉచిత వైద్యసేవలు అందుతున్నాయని పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల గోపి అన్నారు. పెనుమదం గ్రామంలో సచివాలయం–1 పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గోపి పరిశీలించారు. రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, సొసైటీ ఛైర్మన్ కొత్రపాటి వీరాస్వామి, ఉపసర్పంచ్ పితాని చిన్నా, గ్రామకమిటీ అధ్యక్షుడు గెద్దాడ ఏసు, ఎంపీటీసీ చుట్టుగుల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: పెనుగొండ సచివాలయం–04లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు.కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేసి, కొందరి శస్త్ర చికిత్సకు రిఫర్ చేశారు. ఈసీజీ, బ్లడ్ టెస్ట్ చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేసి, అవగాహన కల్పించారు. బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు రాగి జావను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ, ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, పిల్లి చాముండేశ్వరరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాప రెడ్డి(బాబీ), ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను పాల్గొన్నారు.

పాలమూరులో

పెనుమంట్ర: ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యసాధనే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పాలమూరు 2 సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్యుడు కలిదిండి రామచంద్రరాజు ప్రారంభించారు. సర్పంచ్ కాకర రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్పర్సన్ వెలగల వెంకటరమణ, ఎంపీటీసీ పి నరసింహమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కలిదిండి దినేష్రాజు, ఎస్సీసెల్ నాయకుడు వడ్లమూడి ప్రదీప్కుమార్ పాల్గొన్నారు.

జ్ఞాన విజ్ఞాన రూపిణీ నమో నమః



పెనుగొండ: సరస్వతీదేవిగా మహిషాసురమర్ధని



నరసాపురం: రాయిపేటలో సరస్వతి అలంకరణలో దుర్గామాత



పెనుగొండ: సరస్వతీ దేవిగా మూలవిరాట్ వాసవీమాత



పెనుమంట్ర: మల్లిపూడిలో రెడ్డియూత్ ఆధ్వర్యంలో సరస్వతిపూజలు చేస్తున్న దృశ్యం



పాలకొల్లు సెంట్రల్: క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో సరస్వతి దేవి



నరసాపురం రూరల్: వేములదీవి కాపులకొడపలో సరస్వతీదేవి అలంకరణ

నరసాపురం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మూలా నక్షత్రం పురస్కరించుకుని అన్ని మండపాల వద్ద, దేవీ ఆలయాల వద్ద ప్రత్యేక కుంకుమపూజలు చేశారు. సరస్వతీ పూజలు, విద్యాభ్యాసాలు నిర్వహించారు. పండ్ల మార్కెట్ వద్ద జరుగతున్న ఉత్సవాల్లో అమ్మవారు కాత్యాయనీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. 108 మంది మహిళలు ప్రత్యేక కుంకుమపూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండెల సత్యనాఆరయణ, గునిశెట్టి సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. గోల్డ్ మార్కెట్ వద్ద స్వర్ణకారులసంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో అమ్మవారిని వెండి వస్తువులతో అలంకరించారు. గడ్డిబజార్ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాయిపేట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించారు.

పెనుగొండలో..

పెనుగొండ: దేవీ శరన్నవ రాత్రులు సందర్భంగా శుక్రవారం మూలా నక్షత్రం పురస్కరించుకొని ఆలయాల్లో అమ్మవార్లు సరస్వతీ దేవిగా పూజలందుకున్నారు. పెనుగొండ శ్రీనగరేశ్వర మహిషాసురమర్ధనీ, వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలోనూ, అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతి ధాంలోని మరకత శిల వాసవీ మాతలను సరస్వతీ దేవిగా అలంకరించి పూజలు, అభిషేకంలు నిర్వహించారు. విద్యార్థులతో ఆయా ఆలయాల్లో సరస్వతీ పూజలు నిర్వహించారు. అలాగే సిద్ధాంతం జ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి విద్యార్థులు పూజలు నిర్వహించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: దేవిశరన్నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం మూలా నక్షత్రం పురస్కరించుకుని స్థానిక పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో, ఆర్యవైశ్య కల్యాణమండపంలో, శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవార్లను సరస్వతి దేవిగా అలంకరించారు. పట్టణ కూడళ్లలో ఏర్పాటుచేసిన మండపాల్లో మహిళలు, విద్యార్థులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సరస్వతిదేవికి కుంకుమ పూజలు చేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం నిర్వాహకులు ప్రతీ విద్యార్థులకి పుస్తకం, పెన్ను, పలకలు, ప్రసాదం అందజేశారు. క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యాళ్ల సూర్యనారాయణ, కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్ కావలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్. శరన్నవరాత్ర ఉత్సవాలు ఆరో రోజు శుక్రవారం కూడా వేడుకగా సాగాయి. వేములదీవి పడమర గ్రామ పరిధిలోని కాపులకొడపలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పర్రు, కె బేతపూడి, ఎల్బీచర్ల గ్రామాల్లోని దుర్గాదేవి ఆలయాలలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలో వివిధ గ్రామాలలో శరన్నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం అమ్మవార్లను శ్రీసరస్వతిదేవిగా అలంకరించారు. రెడ్డి యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సరస్వతిపూజలు జరిపారు. మార్టేరులోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని శారదాదేవిగా ప్రత్యేకంగా అలంకరించారు.

యలమంచిలిలో..

యలమంచిలి: దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సరస్వతి దేవి జన్మ నక్షత్రమైన మూల నక్షత్ర గడియలను పురస్కరించుకుని శుక్రవారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. దసర ఉత్సవాలకు అమ్మవారి విగ్రహాలను పెట్టిన ప్రతి చోట సరస్వతి పూజ చేశారు. పెద్ద సంఖ్యలో బాలబాలికలు పూజలో పాల్గొన్నారు. మేడపాడు శివాలయంలో అర్చకులు బాదంపూడి సత్యనారాయణమూర్తి గ్రామానికి చెందిన జిన్నూరి దొరబాబు, భార్గవి సరోజనాయుడు దంపతులతో ఈ పూజ నిర్వహించారు.

వైఎన్ కళాశాలకు మరింత ఖ్యాతి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ

నరసాపురం: రాష్ట్రంలోనే ఓ గుర్తింపు కలిగిన నరసాపురం వైఎన్ కళాశాల మరో అరుదైన గౌరవం, గుర్తింపు దక్కించుకుంది. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ వివరాలను వెల్లడించారు. కళాశాలలో విద్యావసతులు, బోధనా నాన్యత, అధ్యాపకుల అనుభవం తదితర అంశాలను పరిశీలించి యూజీసీ ఇచ్చే న్యాక్ గుర్తింపును వరుసగా నాలుగోసారి దక్కించుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీరామరావు, ట్రెజరర్ పోలిశెట్టి రఘురామారావు, ప్రిన్సిపాల్ ఏవీవీ అప్పారావు, డీన్ గంధం రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై నిర్లక్ష్యం తగదు

ఆకివీడు: విద్యుత్ వినియోగదారుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం చైర్పర్సన్ బి.సత్యనారాయణ అన్నారు. స్థానిక సబ్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం వినియోగదారుల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. విద్యుత్ వినియోగంలో వచ్చే సమస్యలు, బిల్లులు, ఇతర సమస్యల్ని తక్షణం పరిష్కరించాలని ఆయన అన్నారు. వినియోగదారులు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే విశాఖ పట్టణంలోని పరిష్కార న్యాయస్థానానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ నియంత్రణ మండలి నియమావళి ప్రకారం నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని అన్నారు. వినియోగదారులు తమ సమస్యల్ని రెండేళ్లలోపు సంస్థకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఏడాదిలో సంస్థకు 359 ఫిర్యాదులు రాగా, ఇందులో 352 పరిష్కరించామని చెప్పారు. 2016 నుంచి ఇప్పటి వరకు 2,423 కేసులు పరిష్కరించినట్టు సత్యనారాయణ వివరించారు. తొలుత వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విద్యుత్ వినియోగం, సమస్యలు, పరిష్కారం వంటివాటిపై పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్.హరిబాబు, ఝాన్సీ, ఏపీఈపీడీసీఎల్ ఈఈ పీర్ అహ్మద్ ఖాన్, ఏడీఏ శ్రీనివాసరావు, ఏఈలు ప్రదీప్, ప్రసాదరాజు, పి.శ్రీనివాసరావు, ఎల్ఐ ఆంజనేయరాజు పాల్గొన్నారు.

లేగ దూడలను సంరక్షించాలి

ఆకివీడు: లేగ దూడల సంరక్షణతోనే పశువులు వృద్ధి చెందుతాయని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య అన్నారు. కుప్పనపూడి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థల అధ్వర్యంలో శుక్రవారం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో 50కి పైగా లేగదూడల్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీతారామయ్య మాట్లాడారు. రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను కూడా వృద్ధి చేయాలన్నారు. డీడీ డాక్టర్ జవహర్ హుస్సేన్ మాట్లాడుతూ లేగదూడల వృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఆడ దూడ పుట్టే విధంగా స్పెర్మ్ అందుబాటులో ఉందని చెప్పారు. ఒక్కడోసు రూ.500ని, చూడు కట్టకపోతే రెండో డోసు ఉచితంగా వేస్తారని అప్పటికీ చూడు లేకపోతే డబ్బు తిరిగి ఇచ్చేస్తారని వివరించారు.

నిధుల మంజూరులో నరసాపురమే ప్రథమం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు రాష్ట్రంలోనే అత్యధిక నిధులు మంజూరైన నియోజకవర్గం నరసాపురమని ప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో జరిగే బస్సుయాత్ర, వచ్చే నెలలో ప్రారంభం కానున్న వై ఏపీ నీడ్స్ జగన్? కార్యక్రమాలపై పట్టణ పార్టీ వార్డు అధ్యక్షులు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, గృహ సారథులు, వలంటీర్లతో ముదునూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ గతేడాది నవంబర్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నరసాపురంలో 3,200 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారన్నారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, బస్టాండ్ నిర్మాణం వంటి పనులు పూర్తి చేశామని చెప్పారు. రూ.530 కోట్లతో ఆక్వా యూనివర్సిటీ నిర్మాణ పనులు ప్రారభించచమే కాకుండా, ఈ ఏడాది నుంచి తరగతుల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ పనులు పూర్తి కావలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలను ప్రజలకు తెలియజెప్పాలని సూచించారు. ఈ నెల 27న నియోజకవర్గంలో జరగనున్న బస్సుయాత్ర విజయవంతం చేయాలని చెప్పారు. ఇక నవంబర్ 1 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్? కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైఎస్సార్ సీపీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, బర్రి జయరాజు, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్కెనడీ, మత్స్యకార సొసైటీలసంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు భూసరపు జయ తదితరులు పాల్గొన్నారు.